egd. No. H/NL 18 ఏడుప్రతి 40 పైసలు శుక్రవారం 4-4-75

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 14

డైబిటాల్
అతిమూత్రము, మధుమేహమునకు ఇందు రక్షితము, ముత్యము, అభ్రకము, మొ॥ చేరియున్నవి. అనుభవ రీత్యావ్యాధిపూర్తినివారణగుచున్నది పథ్యంలేదు. 10 రో. రు. 10-50.
వి. యస్. శర్మా,
రాయాజివీధి - నెల్లూరు.

నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
4-4-74 నుండి
LE MANS
లీ మాన్స్
Stg STEVE Mc QUEEN

6-4-75 నుండి ఉదయం ఆటలో
PREM SHASTRA
ప్రేమ్ శాస్త్ర
దేవానంద్, జీనత్ అమన్, బిందు.

# వీరమాచనేనికి ఉద్వాసన?

## అసమ్మతివర్గ అధ్యక్ష అభ్యర్థి విజయభాస్కర రెడ్డి?



( మా హైదరాబాదు విలేఖరి )

ఢిల్లీలోకి మొదటిచేసే సన్నద్ధం సోమ యాజికి-యజ్ఞకుండం-గుండుచేసి కూర్చో పెట్టడం. అలాగే జరిగేట్లుంది ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారం- అధ్యక్షుడు వెంకటనారాయణను ఇంటికి పంపాలను కోవడం!

ఎలాగూ వచ్చే సంవత్సరం పార్లమెంటు ఎన్నికలు జరగాలకదా! కేంద్రనాయకులు స్రావకలిగిన నాయకుడు లేకపోవడం చేత పెద్దసమస్య నెదుర్కొంటున్నారు. ముఖ్యంగా అన్నిరాష్ట్రాలలోనూ ఎదురు వస్తున్న సమస్య- పదవిలోవున్నవారికి పదవి లేనివారికిమధ్య విభేదాలు. కాల క్రమేణా అవి బహిరంగంగాను గోప్యంగాను సంఘర్షణలకు దారితీస్తున్నాయి.

ఈనాటికి ఇందిరాగాంధికి ప్రధాని కాగల నాయకత్వస్థాయి లేదనే వయసు మీరిన మాజీకాంగ్రెసు నాయకులున్నారు. అటువంటప్పుడు శంకర్‌దయాళ్ శర్మల, బారువాలు కాంగ్రెసు అధ్యక్షులు అంటే గుర్తించేవాళ్లు చాలా అరుదు. మరి గాంధీజీ బ్రతికున్నరోజుల్లోనే కాంగ్రెసు అధ్యక్షుడుగా ఆచార్య కృపలాని మద్రాసువస్తే ఆనాడు దిక్కుల్లోవున్న ముఖ్యమంత్రి ప్రకాశం కృపలానిని కాంగ్రెసు ఆఫీసులో గుమాస్తా అని ధిక్కారించుకున్నారు. ఈనాడు జరుగుతున్నదీ అంతే - ప్రకాశంగారి అంతస్తులేకున్నా ఫలానా వాడు ఎంతటినాయకుడని తీసిపారేయడం.

అటువంటప్పుడు ఇటు శాసనసభాపక్షానికి మధ్యమార్గం నానాటికీ హెచ్చుతూ ఉంది. కేంద్రంవరకు పరిస్థితులు ఇప్పటికి చేయి దాటిపోకుండా ఉన్నాయి ఎందుకంటే అధికారానికి కేంద్రమైన ప్రధానిని ధిక్కరించేవారులేరు. అందుకని ఆమె కాంగ్రెసు అధ్యక్షునిగా ఎవర్ని నామినేటుచేసినా సాగుతూంది.

అయితే రాష్ట్రాలలో అట్లుసాగే వీలు కలగడంలేదు. ప్రదేశ్ కాంగ్రెసుకు, ప్రభుత్వాధిపతులకు తప్పనిసరిగా సంఘర్షణలు జరుగుతున్నాయి. నిన్నటివరకు కరుడుగట్టిన రియాక్షనరీ యీనాడు పదవికోసం చాలాతీవ్రవాది అయిపోతున్నాడు. సమయంవస్తే ఆ గోముఖవ్యాఘ్రం స్వస్వరూపంలోనికి వచ్చేస్తాడు. ఉదాహరణలకు ఎంతోదూరం పోనక్కరలేదు- ఇరుగు పొరుగునే కనపడతాయి అధికారం పదవి మహాత్మ్యం అది.

కాంగ్రెసు చీలిపోయిననాటినుండి పరిస్థితి ఇదే. నాగాలాండ్‌లో జరిగినట్టు ఒకవేళ ప్రభుత్వపతనమే ఏరాష్ట్రంలో నైనా జరిగితే కాంగ్రెసుపార్టీ సభ్యులు ప్రతిపక్షంలో ఉండడానికి అంగీకరిస్తారా అనేది సంశయం అయింది. పరిష్కార మార్గంగా అధికారం, పదవులు ఆధారంగా కాంగ్రెసు సంస్థను నిర్మించాలనే దిక్కావైద్యం అది స్థానవర్గం ప్రారంభించింది.


ఒకవిధంగా ఈవైద్యం కొన్నాళ్ల ఉన్న ఆపదని కాస్త పూడుతుందా? కాగానే పనిచేసింది. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో అడ్‌హాక్ కమిటీనియమించింది. అలాగే మరికొన్ని రాష్ట్రాలలోకూడా. ఈ అనుభవంతో రాబోయే పార్లమెంటు ఎన్నికల ఏర్పాట్లకు అడ్‌హాక్ కమిటీలను అన్నిరాష్ట్రాలకు నియమించాలనుకున్నారు. ఇవాళ్లుగా రాజకీయాల్లో పాతుకొనిపోయినగోముఖవ్యాఘ్రాలకు హరిజనులు,

-కొరవ 6 వ పేజీలో

శాస్త్రీయ దృక్పథం-
సాంకేతిక సమర్థత
మా ప్రత్యేకతలు!

★★

మా రిట్రెడింగ్ ఫ్యాక్టరీలో
క్రొత్తగా నెలకొల్పబడిన
ఇన్‌స్పెక్షన్ స్ప్రెడర్
ఇందుకు తాజా తార్కాణం!



టైర్ ఇన్‌స్పెక్షన్ స్ప్రెడర్ పరికరం

ఈ పరికరంతో టైర్ పరిస్థితిని ఖచ్చితంగా తెలుసుకోవచ్చు. టైర్ రిట్రెడింగ్‌కు పనికివస్తుందా లేదా అనేది ఖచ్చితంగా కనుగొనవచ్చు. హైడ్రాలిక్ పద్ధతిలో పనిచేసే ఈపరికరానికి అమర్చబడిన అనేక చేతులతో టైర్‌ను అన్నివిధాల సాగదీసి, కంటికి కనబడనికోతలను, ఏర్‌బుడగలను సులభంగా గమనించవచ్చు.

శాస్త్రీయత, నమ్మిక, నిజాయితీలతోకూడిన రిట్రెడింగ్‌కు వెంటనే మా వద్దకు రండి!

నెల్లూరు రిట్రెడింగ్ కంపెనీ
పో. బా. నెం. 20 — నెల్లూరు

ఫ్యాక్టరీ - పాలిటెక్నిక్ ఎదురు - నెల్లూరు (ఫోన్: కోవూరు 94)
షోరూం - పొగతోట, నెల్లూరు (ఫోన్: 293)



తే 29_3_75 దిన దివికేగిన

అమృత హృదయుడు

# శ్రీ కె. వి. రామానుజయ్య

( కదిరి వెంకటరామానుజయ్య )

నాగిరెడ్డిపల్లె-కనిగిరితాలూకా

పవిత్రాత్మకు భక్త్యంజలి

ఘటిస్తున్నాము

ఇట్లు,

కె. వి. స్వామినాయుడు (అల్లుడు) - తిరుపతమ్మ (కుమార్తె)

---

పూజనీయులు

## శ్రీ కె. వి. రామానుజయ్య

29 పొంబులో దివంగతులైనారు

వారి ఉత్తరక్రియలు

9-4-75 తేది కనిగిరితాలూకా నాగిరెడ్డిపల్లెలో

మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులకు తెలియజేయుడమైనది

కదిరి రంగమ్మ (ధర్మపత్ని) - కదిరి తిరుపతిరావు (కుమారుడు)

కదిరి నరసింహయ్య (సోదరుడు)

కమ్మిసెట్టి తిరుపతమ్మ, కమ్మిసెట్టి రమణమ్మ,

కొట్టి రుక్మిణమ్మ, కదిరి శకుంతల (కుమార్తెలు)

కదిరి రాజ్యలక్ష్మి (కోడలు)

---

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

### ప్రొఫెసర్ హసన్

కేంద్ర విద్యామంత్రి ప్రొఫెసర్ నురుల్‌హసన్ 5తేది ఉ 11-30 కు విద్యానగర్ కాలేజి వార్షికోత్సవంలో పాల్గొంటున్నారు. హైదరాబాదు-ఇంగ్లీషు సెంట్రల్ ఇన్‌స్టిట్యూటు డైరెక్టరు డాక్టర్ రమేష్ మోహన్ కూడా పాల్గొంటున్నారు.

### రఘునాథరెడ్డి

కేంద్రమంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి షిప్పింగ్‌శాఖమంత్రి శ్రీ హెచ్. ఎం. త్రివేదిని వెంటబెట్టుకుని 3తేది నెల్లూరువద్ద్యాను టి.వ.లో షరామాములు సభ కృష్ణపట్నం ఎంతవరకు ఉపయోగపడగలదో అంతదాకా ఉపయోగించుకోగలమని దిక్కుకుండా దక్కకుండా చెప్పారు శ్రీ త్రివేది.

తర్వాత మంత్రిద్వయం కృష్ణపట్నం సందర్శించారు. సాయంకాలం త్రివేది వెళ్లిపోయారు. రఘునాథరెడ్డి మేధావులు, కార్మికులు, కమ్యూనిస్టు సోదరులు వగైరాల సభల్లో ఉపన్యాసాలు, కాంగ్రెసు నాయకుల ఇళ్లలో విందులు- ఈ కార్యక్రమాల్లో వున్నారు.

### ముగ్గురు మంత్రులు

9తేదిసాయంత్రం వాకాడులో క్రొత్తగా నెలకొల్పిన పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి గవర్నమెంటు హాస్పిటలుకు ఆరోగ్యమంత్రి శ్రీ రామమల్లు ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

6తేది సాయంకాలం రేబాల వెటరినరి ఆస్పత్రికి పశు శాఖామంత్రి శ్రీ వె.కట రామరెడ్డి ప్రారంభోత్సవం, అప్పర్ ప్రయిమరీ స్కూలు భవనానికి శ్రీ రేబాల దశరథరామరెడ్డి ప్రవేశోత్సవం జరుపుతారు.

ఈవారానికి మొత్తం నల్గురేమంత్రులు!

### శిస్తుల గొడవ

శిస్తురెట్టింపు కొన్నిగ్రామాల్లో గొడవగానేవుంది. రెట్టింపుకువ్యతిరేకంగా అప్పీలు చేసుకోవచ్చునన్నారు. కాని అప్పీలు చేసుకుంటే వ్రాతపూర్వకంగా జవాబు చెప్పేవారులేరు. అప్పీలు గిప్పీలతో బలవంతంగా వసూలుచేయడమే జరుగుతున్నది. కనుపర్తిపాడులో అదేజరిగింది. ఇది అన్యాయం గదా?

నెల్లూరుజిల్లా గజిట్‌లో పెన్న పొరుదల కాల్వలు, అనంతసాగరం చెరువు, నక్కలగండి రిజర్వాయరు, కనుపూరుకాల్వ, రాళ్లపాడు రెండవదశ -(జనవరి 16 తేది గజిట్‌లో నోటిఫై అయ్యాయి); నెల్లూరు చెరువు, సర్వేపల్లి రిజర్వాయరు, కనిగిరి రిజర్వాయరు(ఇవి ఫిబ్రవరి10తేది గజిట్‌లో నోటిఫై అయ్యాయి)

-పై వీటి 'నరుగ్రింద శిస్తు రెట్టింపన్న మాట. అంటే వీటిక్రింద ఎకరమునెలలు పారుదల వుంటుందని ప్రభుత్వ ఉద్దేశ్యం. ఇది ఇంకా అన్యాయంగదా?

రైతు గీపెట్టినా వినేవాడుండడు రెట్టింపు శ్రమకంటే, రెట్టింపుశిస్తు చెల్లించుకోవడం వుత్తమం.

### ఇంజక్షన్ చావు

మొన్న స్టోన్‌హవుస్‌పేటలో ఒక 24 ఏళ్ల వైశ్యయువకుడు, ముగురు బిడ్డలతండ్రి ఒక ప్రయివేటు కాంపౌండరువద్ద ఇంజక్షన్ చేయించుకొని ప్రాణాలు కోల్పోయారట. అర్హతలేని వైద్యులు, కాంపౌండర్లు ఈవిధంగా ఎన్నోప్రాణాలు బలిగొంటున్నారు. దీనిని అరికట్టలేరా వైద్యశాఖ?

---

## బర్రె పోయింది

మార్చి 28 తేది కోవూరు చెరువులో మేస్తుండిన మా బర్రె తప్పిపోయింది పొట్టిది, పల్లది, చిర్రకొమ్ములు, మొండి తోక, నిండుచూడుది: ఈపాటికి యీనికూడావుండాలి. పోనిడి తెల్పినవారికి తగిన బహుమానం యివ్వబడును.

డాక్టరు పి. శ్రీనివాసులురెడ్డి,
పిల్లల ఆస్పత్రి
స్టోన్‌హవున్ పేట-నెల్లూరు-2.
ఫోన్: 707 లేక 488.

---


## డిస్ట్రిబ్యూటర్స్ కావలెను

కుతుబ్‌మినార్ సిగరెట్లు
అమ్ముటకు
చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు
డిస్ట్రిబ్యూటర్సు కావలెను.
వివరములకు:
M. S. V. రామన్
16/180 మధ్వపతివారి వీధి,
నెల్లూరు 52400.

## సీలింగు డిక్లరేషన్లు వెంటనే పంపండి

భూకమతాల సీలింగు
శాసనము, రూల్సు రు 10/-
పోస్టేజి రు 2/-

Hand Book on the A. P. Land Reforms Act. 1973 with detailed commentary by Prof. P. C. REDDY Reviewed by A.P. Advocate General. "His treatise is charactarised by a discussing and perceptive analysis.

Pages 660 Price Rs. 30/-
Postage Rs. 2-50
Prabhat Publications
James Gardens, Nellore-2

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**FORD—3000 : Urusus 335**

రైతులకు సదవకాశము

ప్రపంచ ప్రఖ్యాతి చెందిన పోర్డు- 3000. 46-7 Hp. మరియు Urusus 335-35 H. P. ట్రాక్టర్లు 'WORLD BANK PROJECT' క్రింద పెద్ద మధ్య, సన్నకారు రైతులకు తక్కువ పెట్టుబడితో, సులభ వాయిదాలతో తక్కువ వడ్డీతో స్వల్పకాలములో దొరకగలవు.

పై ప్రాజెక్టుక్రింద కావలసినవారు వెంటనే ట్రాక్టర్లను బుక్‌చేసుకొని మీ భూములను బంగారు భూములుగా చేసుకొనేది.

వివరములకు.

**M/s. GOLD FIELDS** Tel 634
(Formerly RAO SONS)
No. 6, Old Post Office Road
NELLORE-3.

## ఈ అంతర్జాతీయ ఆడవాళ్ల సంవత్సరంలో..!

"కారే రాజుల్...రాణీల్..." అని అనవల్సి వుంటుం
ఆధునిక పోతన. రాజులు, రాణీరికాలు ఏనాడో
అంతరించినా, ఆ సాంప్రదాయ చిహ్నాలుమాత్రం
నేటికి పాతబడలేదు. ఆ రోజుల్లో రాణులు మేలిముసుగుల్లో
అంబారీల్లో తిరిగేవారు. ఈనాడు-అందరు ఇల్లాండ్రకు ఆ
అనుభూతిని కల్గించాలని సమకట్టింది పినాకిని. ఎట్లాగంటారా?..

రాజస్థాని చిత్రకళారీతుల్లో వచ్చే ప్రింటు చీరలు
ఒకసారి చూడండి. రాణులు అప్పుడు అంబారీలమీద వెళ్తే,
ఇప్పుడు మీ ఇంటికి రాణి అయిన మీరు వంటినిండా అంబారీలతో
సగర్వంగా నడవవచ్చు. ఈ ఆనందమంతా మీకు అందుబాటైన
వెలలకు మా రాజస్థాని ప్రింటుచీరల్లో లభిస్తుంది. అంతేకాదు...

హస్తినాపురి ప్రింట్లు, గుజరాత్‌నుంచి వచ్చిన
దేవయాని ప్రింట్లు, సాంగనీరు ప్రింట్లు, ఇవేగాక
లేపాక్షి, కోట, సిద్దిపేట, పోచంపల్లి, కోడుమూరు, ఇంకా ఎన్నెన్నో
చీరలు మీ ముంగిట్లో-అంటే, పినాకిని సూపర్‌మార్కెట్లో-ఉన్నాయి.
అందించడమే మా వంతు...ఆనందించడమంటా మీ వంతు.

-పినాకిని కుటుంబం

## హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

వెనుకబడినవారికి, ఇతర బలహీనవర్గాలకు కాంగ్రెసునుదత్తత ఇవ్వడమే ధ్యేయం. ద్రుష్టీయంలో మార్పుకోసం ఎడ్‌హాక్ కమిటీ నిర్మాణం కొంత వరకు న్యాయమే.

రసవైద్యానికి కొన్ని జబ్బులు నయమయినా, తర్వాత మరొకవంక దెబ్బ తీయవచ్చు అంటారు. అలాగే ఒకనాడు ఆంధ్రప్రదేశ్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు మహమ్మదు ఇస్మాయిల్ కలలుకనికని, అవలు పెడుకొని నిరాశావదుడై అనాటి ముఖ్యమంత్రి పి. వి. తో ముఖాముఖి ఘర్షణ వద్దాడు ఇద్దరూపోయారు ఇతరరాష్ట్రాలలో కూడా ముఖ్యమంత్రికి, ప్రదేశ్ కాంగ్రెసు నాయకులకు సంబంధాలు చెడిపోతూనేవున్నాయి.

ఎవరు కర్తఅయితేనేం మనకాంగ్రెసు అధినేతగా వెంకటనారాయణకూడా అలాగే వద్చారు. ఆయన సాధించినది ఏమోగాని తాను పెరగాలని చాలాకాలం వద్దాడు గాజుతొక్కలో వున్నవాళ్లు రాళ్లువిసురుతారని ఆయన మరచిపోయాడు. ఇటు ముఖ్యమంత్రి, అటుకొత్త రఘురామయ్య ప్రాపుతో దరదరా సోపానపథం ఎక్కాలనుకున్నాడు. నిచ్చెనలు ఎక్కుతున్నంతకాలం బాగానేవుంది. కౌన్సిల్ సభ్యత్వం వస్తే తనకుశాసనమోవనంజరిగిందనుకున్నాడు, మంత్రికూడా కావాలని ఉబలాటపడ్డాడు.

మంత్రిత్వం రావడానికి ఉబలాటంలో అడుసులో దూకాడు. మంత్రులతోసహా అందరికి క్రమశిక్షణ పాఠాలనువల్లెవేశాడు. ఇంకేముంది — పెద్దపాము నోరుతెరుచుకొని ఎదురుగా నిలబడింది. రేపోనేడో ఆయనకు స్వస్తిచెప్పడానికి ఢిల్లీలోనూ, ఇక్కడా అందరూ వేచియున్నారు.

ఈమధ్య కేంద్రమంత్రి బ్రహ్మానందరెడ్డి శ్రీశైల యాత్ర సందర్భంగా ఇక్కడికి వచ్చారు. ముఖ్యమంత్రి ఆయనను కలిశారు. ఏంమాట్లాడుకున్నారో పెరుమాళ్ళకు తెలియాలి. ఇక్కడ ఢిల్లీలో పి. వి. కూడా ఊరుకోవడంలేదు. ఫలితంగా వెంకటనారాయణ వచ్చి ఏలాగ వెళ్లే సూచనలున్నాయి మరి కొత్తఅడ్‌హాక్‌కమిటీ అధ్యక్షులెవరో ముఖ్యమంత్రి ఢిల్లీవెళ్లివచ్చాక తెలియాలి. చూడాలి, వెంకటనారాయణకు కాస్త ఊపిరితీసుకునేందుకు టైము దొరుకుతుందేమో!

ఏమైనా ఈసారి అసెంబ్లీలో ప్రాముఖ్యమైన పంచాయతీ రాజ్య వ్యవస్థల మార్పుల వల్ల బ్రహ్మానందరెడ్డి రాజకీయబలాన్ని తగ్గిస్తుంది. అన్ని సమితులు, పరిషత్తులు ఆయన అనుచరుల చేతిలో ఉండబట్టేకదా వేర్పాటువుద్యమం అంతగా ప్రజ్వరిల్లింది అంతేకాక రాబోయే పార్లమెంటు ఎన్నికలలో అభ్యర్థుల నియామకంకూడా ఆయన ప్రమేయంలేకుండా జరిగితే ఎలాగ?

అందుకని అసమ్మతివర్గం అడ్‌హాక్ కమిటీ అధ్యక్షత్వానికి విజయభాస్కరరెడ్డిని అభ్యర్థిగా పరిస్తోంది. ముఖ్యమంత్రివరకు రాష్ట్రంలో ప్రశాంతవాతావరణం కనుక కేంద్రనాయకులకు అభ్యంతరం లేకపోతే ఆయనకూ సమ్మతమే. నారపరెడ్డిఅయినా బాధలేదు. ఒక్క సిద్ధారెడ్డి అంటేనే సరిపడదు, ఖమ్మంజిల్లా రాజకీయాలుకారణం.

ఏమయినా ప్రదేశ్‌కాంగ్రెసు పునర్నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వ్యక్తులు ఎవరయినా జరిగేది ఒక్కటే

— —

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి | 1200-00 |
| ఐ. ఆర్. 20 | | 1100-00 |
| సజ్జలు<br>జొన్నలు | | 1250-00 |
| రాగులు | | 1000-00 |

హరికథలు చెప్పబడును

అందరూ మెచ్చేవిధంగా, మీకు నచ్చేట్టు హరికథలు నవరసభరితముగా చెప్పబడును

"అభినవకళారత్న, గానకళాప్రపూర్ణ"
శ్రీ దేగా వెంకటసుబ్బయ్య
భాగవతార్

11/54 సంతపేట,
బి. ఇ. డి. ట్రెయినింగ్ కాలేజి దగ్గర,
నెల్లూరు.

హరికథలకు
అడ్రసు మారింది

గానకోకిల
శ్రీమతి
టి. రత్న వెంకటసుబ్బమాంబ
భాగవతారిణి,


పొదలకూరు గేటు S. P. బంగళాసమీపం.
నెల్లూరుచెరువు ప్రక్కన.
మీరు స్వయముగా వచ్చి మమ్ములను సంప్రదించండి.

హరికథలు, బుర్రకథలు
చెప్పబడును

కుమారి T. C. లక్ష్మిరాజ్యం
భాగవతారిణి

తారా సిస్టర్సు బుర్రకథ దళం
లింగబలిజవీధి, నవాబ్‌పేట
నెల్లూరు-2.

OPENING SHORTLY



manju's

BAMBOO HUT

COFFEE BAR

కోళ్లఫారం అమ్మబడును

నవలక్ తోటలలోని అన్నివసతులు కలిగిన కోళ్లఫారం అమ్మబడును.

వివరములకు:
బి. కొండారెడ్డి,
లక్ష్మీపురం, నెల్లూరు.
ఫోన్: 796.

వెంకటగిరి శ్రీ రామలింగేశ్వరస్వామివారి
ఉగాది మహోత్సవములు
తే 6-4-75 నుండి 12-4-75 వరకు జరుగును

10-4-75 తేది నుండి 12-4-75 వరకు ఆంధ్రప్రదేశ్ దివ్యజీవన మహాసభలు పూజ్యపాద శ్రీ చిదానంద స్వాములవారి అధ్యక్షతన జరుగును.

పూజ్యపాద చిదానంద
స్వాములవారు
అధ్యక్షులు
దివ్యజీవన సంఘము,
హిమాలయము.



10-4-75 తేది సాయంత్రం 6 గంటలకు
డాక్టర్ టి. ఎం. పి. మహాదేవన్ ఎం. ఎ. పి. హెచ్‌డి గారు
సభలను ప్రారంభింతురు

పెక్కుమంది మహాత్ములు, పండితులు ఈ జ్ఞాన యజ్ఞమున పాల్గొందురు. ఈ పవిత్రమైన ఉగాది ఉత్సవ కార్యక్రమములలో ఎల్లరు పాల్గొన ప్రార్థన.

ఉత్తర ప్రత్యుత్తరములకు, విరాళములకు శ్రీ పి. సుబ్బరామయ్యనాయుడు, అధ్యక్షులు, వెంకటగిరిటౌన్, నెల్లూరుజిల్లాకు పంపప్రార్థన.

ఇట్లు,
ఆహ్వాన సంఘము.

నేపాల్, కాశ్మీర్, సిమ్లా, జయపూర్. ద్వారకలతోటి
సంపూర్ణ ఉత్తర భారత యాత్ర

70 రోజులు మంచి రుచిగల భోజనం పడక వసతులతోటి
25-4-75 మరియు 5-5-75 తేదులందు మా యాత్రా స్పెషల్ రైళ్లుశుభముహూర్తాన నెల్లూరునుండిబయలు దేరును

| | | | |
|---|---|---|---|
| భోజనంతోటి టిక్కెటు 1 కి | 1st | క్లాస్ | రూ. 2,300 లు. |
| .. .. | 2nd | క్లాస్ స్లీపర్ | రూ. 1,400 లు. |
| .. .. | 2nd | C. T. T. | రూ. 1,200 లు |

కావలసినవారు వెంటనే 1-వ క్లాసుకు రూ. 300 లు.
2-వ క్లాసుకు రూ. 200 లు అడ్వాన్సు పంపి తమతమ
సీట్లు రిజర్వు చేసికొనవచ్చును.

— వివరములకు —

శ్రీ రామకృష్ణా యాత్రా
స్పెషల్

7/21, గోపురంవీధి, రంగనాయకులపేట
నెల్లూరు-1.
ఫోన్: 922

1975-76 లో బయలుదేరనున్న సిలోన్, రామేశ్వరం యాత్రల వివరములకు మాతో సంప్రదించండి

ముత్యాలమ్మ జాతర

గూడూరుతాలూకా తూర్పుకనుపూరులో ముత్యాలమ్మ తిరునాళ్ళు (జాతర) 8-4-75 తేది నుండి 10-4-75 వరకు జరుగును. 8-4-75 మంగళవారం అమ్మణ్ణి నిలుపు. 9-4-75 బుధవారం గురునాథస్వామి ఉత్సవం. 10-4-75 గురువారం అమ్మణ్ణి అంపకాలు. భక్తులెల్లరు పాల్గొన ప్రార్థన.

దుప్పూరు రామకృష్ణారెడ్డి,
కార్యకర్త.

(7వ పేజీకొరవ)

తని పదవినుండి తొలగించబడ్డ్రే, ఆతను హైకోర్టుకు పోయి స్టే తెచ్చుకొని, కొనసాగినాడు. ఆ స్టే ఇటీవలనే రద్దయింది; ఆయన పదవిని కోల్పోయారు. కొత్త సర్పంచ్ ఎన్నిక ఫిబ్రవరి 17 తేది జరగాల్సివుండింది. కాని ఆలోగా మళ్లీ సుందర రామరెడ్డి కోర్టుకువెళ్లి ఎన్నికలనిలుపుదలకు స్టే ఉత్తర్వు తెచ్చారు.

## విద్యానగర్ నాటకోత్సవం

ఎస్.వి. యూనివర్సిటీ ఆరవ అంతర్ కళాశాల నాటకపోటీలను విద్యానగర్ కాలేజిలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారు 21తేది ప్రారంభించారు. ఈనాటికీ పల్లెల్లో అంటరానితనం అనేదాన్యం పద లేదనిఅంటూ గోపాలరెడ్డిగారు, హరిజన గిరిజనాది వెనుకబడిన వర్గాలకుచెందిన విద్యార్థుల పురోభివృద్ధికి నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, జనార్ధనరెడ్డిగార్లు కృషిచేస్తున్నారని ప్రశంసించారు.

సభను అధ్యక్షించిన శ్రీ ఆనం సంజీవరెడ్డి ఎం.వి.కె.ఆర్. కాలేజికి ఉన్నత భవిష్యత్తు వుంటుందన్నారు శ్రీ బాలకృష్ణారెడ్డి సంస్థలస్థాపన, నిర్వహణల్లో తానెదుర్కొన్న కష్టాలు; జనార్ధనరెడ్డి, పద్మనాభరెడ్డి కుడిఎడమ భుజాలుగా వుండి చేసిన సేవ వివరించారు.


ప్రిన్సిపాల్ శ్రీ వై. విశ్వనాథం స్వాగతించారు; బాలకృష్ణకళాసదన్ అధ్యక్షుడు శ్రీ వై. వాసుదేవరావు నివేదిక చదివారు.

నాటకపోటీలు 24 తేదీదాకా జరిగాయి; పది కాలేజిలు పాల్గొన్నాయి. చివరిరోజున జిల్లాకలెక్టరు శ్రీ యు. కె. కే. ఉపన్యసించారు; శ్రీమతి పద్మేలాకే బహుమతులు పంచిపెట్టారు.

ఎవరెస్టుఆయిల్ ఇంజన్లు
5/6 H. P.—650 RPM
8 H. P.—850 RPM

డీలర్లు:
ఛత్రాల ఇండస్ట్రీస్
రాజకోట్‌వారి ఎవరెస్ట్ ఇంజనులు
ఉషా ఆయిల్ ఇంజనులకు -
వావిన్ ఇండియావారి పి. వి. సి. పైపులు,
పైపు ఫిటింగ్‌లకు -
మోటార్లు - పవర్ కెపాసిటర్సు - ఆయిల్ ఇంజన్ల స్పేర్సు - జి. ఐ. ఫిట్టింగ్సు మావద్ద దొరకును.
తయారీ లోపమునకు ఒక సంవత్సరము గ్యారంటీ. ఇంజన్లకు ఉచిత సర్వీసు చేయబడును.
A. రాజయ్య ఇంజనీరింగ్ కంపెనీ
ఫోను: 1104
సుబేదారుపేటరోడ్డు – నెల్లూరు-1.


రావుబహదూర్ శ్రీ రేబాల
లక్ష్మీనరసారెడ్డి
పుర మందిర
వజ్రోత్సవములు
1975 ఏప్రెల్ 9, 10 తేదీలలో నెల్లూరు పురమందిరమున జరుగును
9 తేది డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు
సభను ప్రారంభించెదరు
గౌ. శ్రీ రేబాల దశరథరామిరెడ్డిగారు
అధ్యక్షించెదరు
10 తేది రఘు & రవి పార్టీవారిచే వేణుగాన కచేరి
ముఖ్యఅతిథి: గౌ. శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు
ఎల్లరు విచ్చేసి సభలను జయప్రదమొనర్ప ప్రార్థన.
వజ్రోత్సవ ఆహ్వానసంఘ సభ్యులు.

ప్రశస్తమైన
★ అనిల్,
★ క్వాలిటీ,
★ సత్యజీత్
ఆయిల్ ఇంజన్లకు
మాతో సంప్రతించండి

కృష్ణా ఇంజనీరింగ్ కంపెనీ,
15/18 బృందావనం నెల్లూరు Phone: 1551

అగర్భ శ్రీమంతులు కాకపోతే ఏం? — ఆజన్మాంతం శ్రీమంతులు కావచ్చుగా!

# శ్రీ నవభారత ఫైనాన్సు సిండికేట్

ఫోన్: 1298
రిజిష్టర్డు నెం. 5525

చిన్నబజారు - నెల్లూరు

బెనిఫిట్ కం సేవింగ్సు స్కీము

**12-4-1975** శనివారం మధ్యాహ్నం 2 గంటలకు

నెల్లూరు శిఖరంవారివీధిలోని ఆర్య వైశ్య కళ్యాణనిలయం సంఘమునందు

ప్రథమ డ్రా జరుపబడును.

మెంబర్లుగా చేరదలచుకొన్నవారు త్వరపడండి, 'డ్రా' రోజు మెంబర్లు తప్పక హాజరుకావలెను.

ఇట్లు, భాగస్తులు

1. సోమిసెట్టి కాశయ్య
2. వాయిగండ్ల రామయ్య
3. సొల్లేటి వెంకటసుబ్బారావు
4. మునగా శ్రీరాములు
5. మునగా వెంకటశేషయ్య
6. చవల వెంకటేశ్వర్లు
7. రావపూటి నరసింహులుసెట్టి
8. ఆకు ఆదిశేషయ్య
9. సోమిసెట్టి చినకాశయ్య
10. ఆకు పుష్పలత

Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P.